02-12-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఈ చదువులో శబ్దము యొక్క అవసరం లేదు - ఇక్కడైతే తండ్రి ఒకే మంత్రాన్ని ఇచ్చారు, పిల్లలూ, నిశ్శబ్దంగా ఉండి నన్ను స్మృతి చేయండి"

ప్రశ్న:- ఏ పిల్లలకైతే ఈశ్వరీయ నషా ఉంటుందో వారి గుర్తులేమిటి?

జవాబు:- 1. ఈశ్వరీయ నషాలో ఉండే పిల్లల నడవడిక చాలా రాయల్ గా ఉంటుంది. 2. నోటితో చాలా తక్కువగా మాట్లాడుతారు. 3. వారి నోటి నుండి ఎల్లప్పుడూ రత్నాలే వెలువడతాయి. మామూలుగా రాయల్ మనుష్యులు చాలా తక్కువగా మాట్లాడుతారు. మీరైతే ఈశ్వరీయ సంతానము, మీరు రాయల్టీతో ఉండాలి.

ఓంశాంతి. అనంతమైన తండ్రి కూర్చుని అనంతమైన పిల్లలకు అర్థం చేయిస్తారు. వాస్తవానికి ఇలా అనంతమైన పిల్లల కోసం అర్థం చేయిస్తున్నానని చెప్పేవారు ఎవ్వరూ ఉండరు. వారు మన అనంతమైన తండ్రి, వారిని శివబాబా అని అంటారని పిల్లలు అర్థం చేసుకున్నారు. శివ అన్న పేరు ఉన్న మనుష్యులు చాలామంది ఉంటారు, కానీ వారెవరూ అనంతమైన తండ్రులు కారు. అనంతమైన తండ్రి ఒక్కరే, వారు పరంధామం నుండి వచ్చారు. ఆ నిరాకారుడినే పిలుస్తారు. వారిని భగవంతుడు అని అంటారు. బ్రహ్మా, విష్ణు, శంకరులు దేవతలు. భగవంతుడు, ఎవరైతే పరంధామంలో ఉంటారో, వారు ఆత్మలందరికీ తండ్రి. మీరేమీ గురువు-పండితుడు మొదలైనవారి ఎదురుగా రాలేదు. మేము అనంతమైన తండ్రి ఎదురుగా కూర్చున్నామని మీకు తెలుసు. అనంతమైన తండ్రి మధుబన్ లో వచ్చారు. శ్రీకృష్ణుడు మధుబన్ లోకి వచ్చారని వారు అంటారు, కానీ అలా కాదు. అనంతమైన తండ్రి యొక్క మురళియే మధుబన్ లో మోగుతుంది. తండ్రి అర్థం చేయిస్తారు, నేను కల్ప-కల్పము సంగమయుగంలో వస్తాను, అంతేకానీ, ప్రతి యుగంలోను రాను, ప్రతి యుగములోను వస్తారని పొరపాటుగా చెప్పారు. ఈ శాస్త్రాలు మొదలైనవి ఏవైతే ఉన్నాయో ఇవన్నీ భక్తికి సంబంధించినవి. ఇవి అనాది అని కాదు. ఈ సాగరము మరియు నీటి నదులు అనాది అని బాబా అర్థం చేయించారు. ఇకపోతే, భక్తి అనాది అని కాదు. మీకు తెలుసు, సత్య, త్రేతా యుగాలలో భక్తి ఉండదు. భక్తి ద్వాపరములో ప్రారంభమవుతుంది. అనంతమైన తండ్రి, ఎవరైతే జ్ఞాన సాగరుడో, వారు ఈ బ్రహ్మా ద్వారా కూర్చుని జ్ఞానం వినిపిస్తారు. సూక్ష్మవతనములోనైతే వినిపించరు, తండ్రి ఇక్కడ సమ్ముఖముగా కూర్చుని అర్థం చేయిస్తారు, అందుకే దూరదేశములో నివసించేవారు... అని గానం చేస్తారు. మీకు తెలుసు, ఆత్మలమైన మనం సోదరులము, దూరదేశంలో నివసించేవారము. పాడేవారు ఏమీ అర్థం చేసుకోరు. మీరు యాత్రికులు, పాత్రను అభినయించేందుకు దూరదేశం నుండి వచ్చారు. ఇది కర్మక్షేత్రమని మీకు తెలుసు. ఇక్కడ ఓటమి మరియు గెలుపు యొక్క ఆట ఉంటుంది. ఇది కూడా తండ్రి అర్థం చేయిస్తారు. శాంతి లభించాలని మనుష్యులందరూ కోరుకుంటారు. శాంతి అని ముక్తిధామము గురించి ఏమీ అనరు. ఇక్కడ ఉంటూ శాంతిని కోరుకుంటారు. కానీ ఇక్కడైతే మనసుకు శాంతి లభించజాలదు. సన్యాసులు శాంతి కోసం అడవులకు వెళ్తారు, ఆత్మలమైన మనకు శాంతి అనేది మన నిరాకారీ ప్రపంచంలోనే లభించగలదని వారికి తెలియనే తెలియదు. ఆత్మ బ్రహ్మములో లేక పరమాత్మలో లీనమైపోతుందని వారు భావిస్తారు. ఆత్మ స్వధర్మమే శాంతి అని కూడా అర్థం చేసుకోరు. ఇలా ఆత్మయే మాట్లాడుతుంది. ఆత్మ శాంతిధామంలో ఉంటుంది. అక్కడే దానికి శాంతి లభిస్తుంది. ఈ సమయంలో అందరికీ శాంతి కావాలి. సుఖాన్ని సన్యాసులెవ్వరూ అంగీకరించరు. వారు నిందిస్తారు ఎందుకంటే శాస్త్రాలలో సత్య, త్రేతా యుగాలలో కూడా కంసుడు, జరాసంధుడు ఉండేవారని చూపించారు. లక్ష్మీ-నారాయణులను మర్చిపోయారు. తమోప్రధాన బుద్ధి కలవారిగా అయ్యారు. తండ్రి అంటారు, నేను నిరాకారుడిని. పరమాత్మ నామ-రూపాలకు అతీతమైనవారని వారు అంటారు. ఒకవైపు మహిమను పాడుతారు, మళ్ళీ సర్వవ్యాపి అని అంటారు, నామ-రూపాలకు అతీతమైనవారు అయినప్పుడు మళ్ళీ సర్వవ్యాపి ఎలా అవుతారు. ఆత్మకు కూడా రూపం తప్పకుండా ఉంటుంది. ఆత్మ నామ-రూపాలకు అతీతమైనదని ఎవ్వరూ అనలేరు. భృకుటి మధ్యలో... అని అంటారు. కావున ఆత్మయే ఒక శరీరాన్ని వదిలి మరొకదానిని తీసుకుంటుంది. పరమాత్మ పునర్జన్మలు తీసుకోరు. జనన-మరణాలలోకి మనుష్యులు వస్తారు. ఇది మీ చదువు. చదువులో భాజా భజంత్రీలు ఏమీ మోగించరు. మీ చదువు ఉదయము ఉంటుంది. ఆ సమయంలో మనుష్యులు నిదురిస్తూ ఉంటారు. వాస్తవానికి మీరు పాటలు వేయాల్సిన అవసరం కూడా లేదు. మనమైతే శబ్దం నుండి అతీతంగా వెళ్తాము. దీనిని నిమిత్తముగా అందరినీ మేల్కొల్పేందుకు మోగించాల్సి ఉంటుంది. మురళిని చదవడంలో లేక వినడంలో శబ్దం బయటకు వెళ్ళదు. చదువులో శబ్దం ఉండనే ఉండదు. తండ్రి కూర్చుని మంత్రాన్ని

ఇస్తారు - పిల్లలూ, మౌనంగా ఉండి నన్ను స్మృతి చేయండి. కూర్చొని ఒకొక్కరికీ చెవిలో మంత్రాన్ని ఇచ్చేందుకు ఇక్కడ గురువులు మొదలైనవారైతే ఎవరూ లేరు. మళ్ళీ ఎవరికీ వినిపించకూడదు అని అంటారు. ఇక్కడైతే ఆ విషయము లేదు. బాబా అయితే జ్ఞాన సాగరుడు.

ఇది గీతా పాఠశాల. మరి పాఠశాలలో మంత్రాన్ని ఇవ్వడం జరుగుతుందా ఏమిటి? మీరు ఎప్పుడైనా ఎవరికైనా వ్యక్తిగతంగా అర్థం చేయించినప్పుడు పాటను వేస్తారా ఏమిటి? లేదు. క్లాసులో కూడా అలాగే అర్థం చేయించాలి. చిత్రాలు కూడా ఎదురుగా ఉన్నాయి. ఎవరైతే ఎప్పుడూ మ్యాపునే చూసి ఉండరో, ఇంగ్లాండు, నేపాల్ ఎక్కడ ఉన్నాయో ఏం అర్థం చేసుకుంటారు. ఒకవేళ మ్యాపును చూసి ఉంటే అది బుద్ధిలోకి వస్తుంది. పిల్లలైన మీకు కూడా చిత్రాలపై మొత్తం డ్రామా యొక్క రహస్యాన్ని అర్థం చేయించడము జరిగింది. ఈ జ్ఞానం ఎటువంటిదంటే చిత్రాలు లేకుండా కూడా అర్థం చేయించవచ్చు. మనుష్యులకు భగవంతుడి గురించి ఏమీ తెలియదు. కల్పము ఆయువునైతే ఎక్కువగా చేసేసారు. ఇప్పుడు మీకు తండ్రి అర్థం చేయించారు. మీరు మళ్ళీ ఇతరులకు అర్థం చేయించవలసి ఉంటుంది. 4 యుగాలను 4 భాగాలుగా చేయవలసి ఉంటుంది, మళ్ళీ సగం-సగం చేయవలసి ఉంటుంది. అర్ధ భాగంలో కొత్త ప్రపంచం, అర్ధ భాగంలో పాత ప్రపంచం ఉంటుంది. కొత్త ప్రపంచం యొక్క ఆయువును ఎక్కువగా చూపిస్తారని కాదు. ఒకవేళ ఏదైనా ఇంటికి 50 సంవత్సరాల ఆయువు ఉన్నట్లయితే సగం గడిచిన తర్వాత పాతది అని అంటారు. ప్రపంచానిది కూడా ఇంతే. ఇవన్నీ తండ్రే వచ్చి పిల్లలకు అర్థం చేయిస్తారు. ఇందులో పాటలు పాడాల్సిన లేక కవితలు మొదలైనవాటిని వినిపించాల్సిన అవసరం లేదు. సంగమయుగ బ్రాహ్మణులైన మన ఆచార-వ్యవహారాలు పూర్తిగా అతీతమైనవి. సంగమయుగము అని దేనినంటారు, సంగమములో ఏం జరుగుతుంది అన్నది ఎవరికీ తెలియదు. మీకు తెలుసు, దూర దేశములో నివసించే తండ్రి పతిత ప్రపంచంలోకి వచ్చారు. బ్రహ్మ, విష్ణు, శంకరులది దూరదేశము కాదు. దూరదేశము శివబాబాది మరియు ఆత్మలది. మనమందరము నిరాకారీ ప్రపంచంలో ఉండేవారము. మొదటిది నిరాకారీ ప్రపంచము, తర్వాతది ఆకారీ, ఆ తర్వాతది సాకారీ ప్రపంచము. నిరాకారీ ప్రపంచము నుండి మొదట దేవీ-దేవతా ధర్మం యొక్క ఆత్మలు వస్తాయి. మొదట సూర్యవంశీయులు ఇక్కడ ఉండేవారు, తర్వాత చంద్రవంశీ ఆత్మలు వస్తారు. సూర్యవంశీయులు ఉన్నప్పుడు చంద్రవంశీయులు లేరు. చంద్రవంశీయులు ఎప్పుడైతే ఉంటారో, అప్పుడు సూర్యవంశీయులు గతంలో ఉండేవారని అంటారు. త్రేతాలో లక్ష్మీ-నారాయణుల పాత్ర గడిచిపోయిందని అంటారు. ఇకపోతే, మేము మళ్ళీ వైశ్యులుగా, శూద్రులుగా అవుతామని అనరు. అలా అనరు. ఈ జ్ఞానం మీకు ఇప్పుడు ఉంది. తండ్రి మీకు చక్రం యొక్క రహస్యాన్ని అర్థం చేయిస్తారు. వారు త్రిమూర్తిని తయారుచేసారు. కానీ శివుడి గురించి వేయలేదు. శివుడిని తెలుసుకున్నట్లయితే చక్రాన్ని కూడా తెలుసుకుంటారు. శివుడిని తెలుసుకోని కారణంగా చక్రాన్ని కూడా తెలుసుకోరు. దూరదేశంలో నివసించేవారు... అని అంటారు. కానీ భగవంతుడే పతిత-పావనుడు అని తెలియదు. మీకు తెలుసు, ఇది మన చాలా పెద్ద యజ్ఞము. ఆ యజ్ఞంలో నువ్వులు, యవలు వేస్తారు. ఇది రాజస్వ అశ్వమేధ రుద్ర జ్ఞాన యజ్ఞము. ఈ యజ్ఞంలో మొత్తం పాత ప్రపంచం యొక్క సామగ్రి స్వాహా కానున్నది. ఎవరైతే రాజ్యాన్ని పొందేది ఉందో, వారే పూర్తిగా యోగంలో ఉంటారు. వెండి యుగంలో కూడా రెండు కళలు తక్కువ అని అంటారు. మొదటి 1,250 సంవత్సరాలు సత్యయుగానికి సంబంధించినవి. మళ్ళీ 625 సంవత్సరాలలో ఒక కళ తగ్గిపోతుంది, దిగే కళ కదా. త్రేతాలో ఇంకా మాలిన్యం చేరుకుంటుంది. ఇప్పుడు పిల్లలైన మీకు అర్థం చేయించడం జరుగుతుంది - ఎంతగా తండ్రితో బుద్ధియోగం పెట్టుకుంటారో, అంతగా మాలిన్యం తొలగుతుంది. లేదంటే శిక్షలు పొంది మళ్ళీ వెండి యుగంలోకి వస్తారు. శ్రీకృష్ణుడిని అందరూ ప్రేమిస్తారు, ఊయలలో ఊపుతారు. రాముడిని అంతగా ఊయలలో ఊపరు. ఈ రోజుల్లోనైతే రేసు చేస్తారు. కానీ లక్ష్మీ-నారాయణులే బాల్యంలో రాధే-కృష్ణులని ఎవరికీ తెలియదు. రాధే-కృష్ణులపై చాలా దోషాలు మోపారు, లక్ష్మీ-నారాయణులపై ఏ దోషము లేదు. శ్రీకృష్ణుడు చిన్న పిల్లవాడు. పిల్లలు మరియు మహాత్ములు సమానమైనవారని అంటారు. మహాత్ములైతే సన్యసిస్తారు, సన్యసించేందుకు శ్రీకృష్ణుడు పతితుడేమీ కాదు. చిన్న పిల్లవాడు పవిత్రంగా ఉంటాడు, అందుకే వారిని అందరూ ప్రేమిస్తారు. మొదట సతోప్రధానంగా ఉంటారు, తర్వాత సతో, రజో, తమోలలోకి వస్తారు. శ్రీకృష్ణుడిని అందరూ చాలా స్మృతి చేస్తారు. బాబా యొక్క మన్మనాభవ మంత్రమైతే చాలా ప్రసిద్ధమైనది. దేహీ-అభిమానిగా అవ్వండి. దేహం యొక్క ధర్మాలన్నింటినీ విడిచిపెట్టండి. ఈ జ్ఞానాన్ని మీరు ఏ ధర్మం వారికైనా ఇవ్వవచ్చు. అనంతమైన తండ్రి అంటారు, అల్లాహ్ ను స్మృతి చేయండి. ఆత్మ అల్లాహ్ కు సంతానము. ఆత్మ అంటుంది, ఖుదా తాలా, అల్లాహ్ సాయి. ఎప్పుడైతే అల్లాహ్ అని అంటారో, అప్పుడు తప్పకుండా నిరాకారుడైన, ఆత్మ యొక్క తండ్రినే అందరూ స్మృతి చేస్తారు. అల్లాహ్ అని అనడముతో తప్పకుండా దృష్టి పైకి వెళ్తుంది. అల్లాహ్ పైన ఉంటారని బుద్ధిలోకి వస్తుంది. ఇది సాకార సృష్టి. మనం అక్కడ నివసించేవారము.

తండ్రి అంటారు - నేను కూడా యాత్రికుడిని, మీరు కూడా యాత్రికులు. కానీ యాత్రికులైన మీరు పునర్జన్మలలోకి వస్తారు, యాత్రికుడినైన నేను పునర్జన్మలలోకి రాను. నేను మిమ్మల్ని ఛీ-ఛీ పునర్జన్మల నుండి విడిపిస్తాను. ఈ రావణ రాజ్యంలో మీరు చాలా దుఃఖితులుగా ఉన్నారు, అందుకే నన్ను పిలుస్తారు. తండ్రి ఎంత మంచి-మంచి విషయాలను మీకు అర్థం చేయిస్తారు. పిల్లలూ, ఇప్పుడిక ఆట పూర్తవుతుంది. ఇక్కడ చాలా దుఃఖం ఉంది. ప్రతి వస్తువు ఎంత ఖరీదైనదిగా అయిపోయింది, మళ్ళీ చౌకగా ఏమైనా అవుతాయా. ఇంతకుముందు చౌకగా ఉండేవి. అందరి వద్ద ధాన్యం మొదలైనవి ఎంతగానో ఉండేవి. సత్యయుగాన్ని స్వర్ణిమ యుగం అని అంటారు. అక్కడ బంగారపు నాణాలు ఉండేవి. అక్కడ బంగారమే బంగారం ఉంటుంది, వెండి కూడా ఉండదు. అక్కడ బజారులు కూడా చాలా ఆడంబరంగా ఉంటాయి. వజ్ర-వైఢూర్యాలు ఏమేమి ధరిస్తూ ఉంటారు. అక్కడ వజ్ర-వైఢూర్యాల ఆటనే నడుస్తుంది. వ్యవసాయం చాలా ఉంటుంది. ఇక్కడ అమెరికాలో ధాన్యం ఎంత ఉంటుందంటే, దానిని కాల్చేస్తారు. ఇప్పుడు ఏదైతే మిగులుతుందో దానిని అమ్మేస్తారు. భారత్ కు దానం చేస్తారు. భారత్ యొక్క గతి చూడండి, ఏమైపోయింది. తండ్రి అంటారు, నేను మీకు ఎంతటి రాజ్య భాగ్యాన్ని ఇచ్చాను. మీ దేవీ-దేవతా ధర్మం చాలా సుఖాన్ని ఇచ్చేటువంటిది. దానినే స్వర్ణిమ యుగం అని అంటారు. మహమ్మద్ గజనీ వజ్ర-వైఢూర్యాల సంపదను దోచుకొని ఎన్ని ఒంటెలపై నింపుకొని తీసుకువెళ్ళారు. ఎంత సంపదను తీసుకొని ఉంటారు? ఎవరైనా ఏమైనా లెక్క తీయగలరా. ఇప్పుడు మీరు మళ్ళీ యజమానులుగా అవుతున్నారు. ఒక్క యాత్రికుడు మొత్తం ప్రపంచాన్ని సుందరంగా చేసేవారు. స్మశానవాటికను మార్చి పరిస్తాన్ ను స్థాపన చేస్తారు. ఇక్కడకు పిల్లలైన మీరు రిఫ్రెష్ అయ్యేందుకు వచ్చారు. యాత్రికుడిని స్మృతి చేస్తారు. మీరు కూడా యాత్రికులు. ఇక్కడకు వచ్చి 5 తత్వాల శరీరాన్ని తీసుకున్నారు. సూక్ష్మవతనంలో 5 తత్వాలు ఉండవు. 5 తత్వాలు ఇక్కడ ఉంటాయి, ఇక్కడ మీరు పాత్రను అభినయిస్తారు. మన నిజమైన దేశం అక్కడ ఉంటుంది. ఈ సమయంలో ఆత్మ పతితంగా అయ్యింది, అందుకే తండ్రిని పిలుస్తారు, మీరు రండి - వచ్చి మమ్మల్ని పావనంగా చేయండి. రావణుడు మనల్ని పతితముగా చేసి నల్లగా చేసాడు. ఎప్పటి నుండైతే రావణుడు వచ్చాడో, అప్పటి నుండి మనం పతితంగా అయ్యాము. మనం పావనంగా ఉండేవారమని ఇప్పుడు తప్పకుండా అర్థం చేసుకున్నారు, అందుకే ఓ పతిత-పావనా రండి అని స్మృతి చేస్తారు. ఎవరో ఒకరు ఉండే ఉంటారు, అందుకే పిలుస్తున్నారు. పిల్లలు తండ్రిని, ఓ గాడ్ ఫాదర్ అని పిలుస్తారు. వారి పేరే ఉంది హెవెన్లీ గాడ్ ఫాదర్. మరి తప్పకుండా హెవెన్ నే రచిస్తారు.

చదువులో భాజా భజంత్రీల అవసరమే లేదని బాబా అర్థం చేయించారు. బాబా అన్నారు, కొన్ని మంచి-మంచి పాటలు ఉన్నాయి, వాటిని బాబా తయారుచేయించారు - కనుక ఎప్పుడైనా ఉదాసీనత వస్తుందని గమనించినట్లయితే స్వయాన్ని రిఫ్రెష్ చేసుకునేందుకు ఇలాంటి-ఇలాంటి పాటలు పెట్టుకోండి. కానీ ఎంతగా శబ్దం తక్కువగా ఉంచితే అంత మంచిది. రాయల్ మనుష్యులు తక్కువ శబ్దం చేస్తారు. నోటితో తక్కువగా మాట్లాడాలి. రత్నాలు వెలువడినట్లుగా ఉండాలి. మీరు ఈశ్వరుని పిల్లలు, కావున ఎంతటి రాయల్టీ ఉండాలి, మీలో ఎంతటి నషా ఉండాలి. మీకు ఎంతటి నషా అయితే ఉండాలో అంతటి నషా రాజు యొక్క కొడుకుకి కూడా ఉండదు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వయాన్ని సదా రిఫ్రెష్ గా ఉంచుకోవాలి. నోటి నుండి రత్నాలే వెలువడాలి. ఎప్పుడైనా ఉదాసీనత మొదలైనవి వస్తే బాబా చేత తయారుచేయించబడిన పాటలను వినాలి.

2. దేహీ-అభిమానిగా అయ్యే ప్రాక్టీసు చేయాలి. స్మృతిలో ఉంటూ మాలిన్యాన్ని తొలగించుకునే పురుషార్థం చేయాలి.

వరదానము:- ఒక్కరి స్మృతిలో మనసును ఏకాగ్రం చేసి మన్మనాభవగా ఉండే ఎవర్రెడీ సంపూర్ణ భవ

సదా స్మృతిలో ఉంచుకోండి, ప్రతి సమయము ఎవర్రెడీగా ఉండాలి. ఏ సమయంలోనైనా ఏ పరిస్థితి వచ్చినా కానీ మేము ఎవర్రెడీగా ఉంటాము, రేపు వినాశనం అయినా కూడా మేము తయారుగా ఉన్నాము. ఎవర్రెడీ అనగా సంపూర్ణము. సంపూర్ణంగా అయ్యేందుకు ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ లేరు, ఈ ఏర్పాటు కావాలి. మనసు సదా ఒక్కరి వైపే మన్మనాభవగా ఉన్నట్లయితే ఎవర్రెడీగా అవుతారు. ఎవర్రెడీగా అయి సేవ చేసినట్లయితే సేవలో కూడా సహయోగం లభిస్తుంది, సఫలత కూడా లభిస్తుంది.

స్లోగన్:- తండ్రి యొక్క వేల రెట్ల సహాయానికి పాత్రులుగా అవ్వాలంటే ధైర్యమనే అడుగు ముందుకు వేయండి.